బి.యన్. మూవీస్

పచ్చని సంసారం

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: బి.లక్ష్మీదీపక్

నిర్మాత

బి.నారాయణ



తారాగణం

రవి		క్రిష్ణ		
భవానీప్రసాద్	-	గుమ్మడి		
సదానందం	-	పద్మనాభం		
చిదానందం	-	రాజబాబు		
రాజా	-	రామకృష్ణ		
దుర్గాప్రసాద్	-	ధూళిపాళ		
లక్ష్మయ్య	-	మిక్కిలినేని		
నర్సయ్య	-	పెరుమాళ్లు		

పచ్చని సంసారం

సుశీల	-	వాణిశ్రీ
దుర్గాంబ	-	సూర్యకాంతం
లీల	-	గీతాంజలి
సుబ్బులు	-	విజయలలిత
వాణి	-	సంధ్యారాణి

&

శారద	-	కె.ఆర్. విజయ

బేబి రాణి-బేబి శ్రీదేవి-బేబి డాలీ

&

ఆనందమోహన్-భీమరాజు-ప్రసాద్-డా॥ రమేష్-సురేఖ

పచ్చని సంసారం

కథా సంగ్రహము

★

భవానీప్రసాద్ స్థితిమంతుడు. విశాల హృదయుడు. మంచికి మారుపేరు. ఆడదిక్కులేని తన సంసారానికి దీపంగా మణిపూస లాంటి సుశీలను యింటికి తెచ్చాడు. ఎవరూ లేని సుశీల భవానీప్రసాద్ ఆదరణలో ఉంటూ చదువుకుంటూంది.

భవానీప్రసాద్ తమ్ముడు దుర్గాప్రసాద్ పల్లెలో అన్నగారి ఆస్థి అజమాయిషీ చేస్తూ అందినంతవరకూ దిగమింగుతున్నాడు. దుర్గాప్రసాద్ కూతురు వాణి, కొడుకు సదానందులను అన్నగారింట్లోనే ఉంచి కాలేజీలో చదివిస్తున్నాడు.

భవానీప్రసాద్ చెల్లెలు దుర్గాంబ భర్తను ఇంట్లోంచి పంపివేసింది. ఏ దిక్కులేక భవానీ ప్రసాద్ యింట్లోనే మకాం పెట్టింది, కూతురు లీల, కొడుకు చిదానందంలతోసహా! ఆవిడ ఆశయాలకి గొడ్డలిపెట్టుగా సుశీల ఆ యింట్లో అధికారం సంపాదించడంతో దుర్గాంబ అవకాశంకోసం కూర్చుంది.

భవానీ కుమారుడు రవి విదేశాలనుంచి తిరిగివచ్చాడు. సుశీలను ప్రేమించాడు.

ప్రకృతి పరిహసించిన ఒకనాటిరాత్రి వారిద్దరూ శారీరకంగా కలుసుకున్నారు. మర్నాటి ఉదయం సుశీల విలపించింది. రవి దైవసన్నిధానంలో ఆమెకు తాళికట్టాడు. రోజులు దొర్లిపోతున్నాయ్. కాలేజీలో అకతాయిగా తిరిగే రాజా సుశీలను అవమానింపబోయి అవమానం పొందాడు. తత్ఫలితం అతనిలో పరివర్తన కలిగింది. రవి, సుశీలలపైన అతనికి గురి ఏర్పడింది. ఆ యింటికి రాకపోకలు సాగించాడు.

సుశీల గర్భవతి అని యింట్లోనివాళ్ళందరికి తెలిసింది. అవకాశంకోసం పొంచికూర్చున్న దుర్గాంబ అదిసాకుగా విజృంభించింది. అవివాహిత సుశీల గర్భవతి కావటం అక్రమం, అసంబద్ధం అని భవానీకి నూరిపోసింది. పరిస్థితి విషమించిందని తెలిసి రవి నిజాన్ని నిర్భయంగా వెల్లడించాడు. భవానీ ప్రసాద్ సుశీల తన కోడలని తెలిసిమురిసిపోయాడు. తాత్కాలికంగా తన ఆటలు సాగవని వెనక్కు తగ్గింది దుర్గాంబ.

కొన్నాళ్ళకు రవి-సుశీలకు బాబుపుట్టాడు. రాజా బాబు నెపంతో ఆ యింటికి వచ్చినా, వాణిని గాఢంగా ప్రేమించా

డని సుశీల-రవి గ్రహించారు. భవానీ ప్రసాద్‌కి బాబుకినడుమ ఒక గట్టి అనుబంధం ఏర్పడింది.

రాజా - వాణీల నీడలను, సుశీల - రాజాల నీడలుగా భవానీప్రసాద్‌కి చూపించి నమ్మించింది దుర్గాంబ. భవానీ ప్రసాద్ కోపంలో రాజాను అవమానించాడు. ఎంత మంచి వారి జీవితంలోనైనా ఒక్క విషమక్షణం ఉండకపోదు. ఆ క్షణం సుశీల జీవితంలో కార్చిచ్చు రేపింది. నిర్దోషి సుశీల భవానీప్రసాద్‌ను అడగటం నేరమైంది.

చిలికి చిలికి గాలివానగా మారింది ఆ సంఘటన. ఆత్మాభిమానం పేరిట భార్యా, భర్తా, తాతా, మనుమడు విడిపోయారు.

నిస్సహాయంగా సుశీల కన్నబిడ్డతో యిల్లు విడిచిపెట్టింది ఆ తర్వాత ఏం జరిగింది?

“సుశీల నిర్దోషి” అని భవానీ ప్రసాద్ నమ్మారా?

ఏ సమాజానికి భయపడి రవి తన భార్యను దూరం చేసుకున్నాడో ఆ సమాజం ఇచ్చిన సమాధానం ఏమిటి?

రాజా-సుశీలల మధ్య ఉన్న ఆ అనుబంధం ఏమిటి?


దుర్గాప్రసాద్-దుర్గాంబల కుయుక్తులు ఫలించాయా?

ఆత్మాభిమానంకోసం పోరాడే సుశీలకు దక్కిన ప్రతిఫలం ఏమిటి?

ఇవన్నీ తెలుసుకోవాలంటే—

‘పచ్చని సంసారం’ చూడండి.

పాటలు



పాట నెం. 1 రచన : దాశరథి

పాడినవారు : పి. సుశీల

సాకీ : అమ్మా!నీవులేని తావేలేదూ!
నా మదిలో నిలిచిపోవమ్మా!

పల్లవి: అమ్మా నీవులేని తావేలేదూ!
నా మదిలో నిలిచిపోవమ్మా!

అమ్మా! నీవులేని తావేలేదూ!
నా మదిలో నిలిచిపోవమ్మా!

చరణం 1 : దినరాజుగానీ
నెలరాజు గానీ
దినరాజుగానీ
నెలరాజుగానీ
నీ సైగలోనే నడిచేను తల్లీ
శిలలోన జలము
పువ్వులోన మధువు
నీ కరుణతోనే నిలిచేను తల్లీ
ఓ — —

అమ్మా! నీవులేని తావేలేదూ!
నా మదిలో నిలిచిపోవమ్మా!

చరణం 2 : పన్నీరు గానీ
కన్నీరు గానీ
చిరునవ్వుతోనే జీవింతుమమ్మా

పన్నీరు గానీ
కన్నీరు గానీ
చిరునవ్వుతోనే జీవింతుమమ్మా!



ఈ లోకులంతా
నీ పాపలమ్మా
లాలించవమ్మా
పాలించవమ్మా
ఓ..........

అమ్మా! నీవులేని తావేలేదూ!
నా మదిలో నిలిచిపోవమ్మా!

పాట నెం. 2

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : ఘంటసాల
& సుశీల



ఆమె : అనురాగమాల విరిసింది
అనురాగమాల విరిసింది
అణువణువూ నవమధువూ వెల్లివిరిసింది

అతను : మనసైన జాబిలి దొరికింది
మనసైన జాబిలి దొరికింది
అణువణువున నవమధువు వెల్లివిరిసింది

ఆమె : అనురాగమాల విరిసింది

ఆమె - ఓ ఆరేయి తొలిహాయి ఈ వేళ మెరిసింది

అతను : ఓ ఆనాటి విరిజల్లు ఈనాడు కురిసింది

ఆమె : కనరాని అనుభూతి తనువెల్ల వీచింది
కనరాని అనుభూతి తనువెల్ల వీచింది

అతను : పగడాల పెదవి మెత్తగ నన్నే చూసింది
పగడాల పెదవి మెత్తగ నన్నే చూసింది

ఆమె : అనురాగమాల విరిసింది
అణువణువూ నవమధువు వెల్లివిరిసింది

అతను : మనసైన జాబిలి దొరికింది

ఆమె : ఓ నినువీడి క్షణమైన నేనుండలేను

అతను : ఓ నీ నీల నయనాల నే దాగినాను

ఆమె : ఎదలోని పొదరింట ఒదిగింది నీవే
ఎదలోని పొదరింట ఒదిగింది నీవే

అతను : కలలోన నీవే కౌగిలిలోన నీవే
కలలోన నీవే కౌగిలిలోన నీవే

ఇద్దరు : అనురాగమాల విరిసింది
అణువణువూ నవమధువు వెల్లివిరిసింది
అనురాగమాల విరిసింది

పాట నెం. 3

రచన : దాశరథి
పాడినది : ఘంటసాల

పల్లవి : పాపాయి నవ్వులే మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు
పాపాయి నవ్వులె మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు
చల్లనైన తల్లికన్న దైవమేది
పిల్లలున్న ఇల్లుకన్న స్వర్గమేది
పాపాయి నవ్వులే మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు

చరణం 1 : ఇంటింట పూగాలి వుయ్యాల
ఇల్లాలు పాడాలి జోలపాట
ఇంటింట పూగాలి వుయ్యాల
ఇల్లాలు పాడాలి జోలపాట
మురిసే తాతయ్య
మైమరచి పోవాలి
మురిసే తాతయ్య
మనసులు పండాలి-మమతలే నిండాలి
మనసులు పండాలి మమతలే నిండాలి
పాపాయి నవ్వులే మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు

చరణం 2 : ముద్దులతో పెద్దలనే మురిపించేరు
అందరికీ అనురాగం అందించేరు
ముద్దులతో పెద్దలనే మురిపించేరు
అందరికీ అనురాగం అందించేరు
జిలిబిలి పలుకులతో
అలరించే పాపలతో
జిలిబిలి పలుకులతో
అలరించే పాపలతో
పచ్చని సంసారం-వెలగాలీ కలకాలం
పచ్చని సంసారం వెలగాలీ కలకాలం
పాపాయి నవ్వులే మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు
చల్లనైన తల్లికన్న దైవమేది
పిల్లలున్న ఇల్లుకన్న స్వర్గమేది
పాపాయి నవ్వులే మల్లెపూలు
ఇల్లంతా నిండెలే పరిమళాలు

పాట నెం. 4

రచన : యం. గోపి
పాడినవారు : పి. సుశీల

సాకీ : పాడమని పాటవినే రాజు ఎవ్వరూ?

పల్లవి : పాడమనీ పాటవినే రాజు ఎవ్వరూ?
మనిషిగా ఒక్కరూ మనసు నివ్వరూ!

పాడమనీ పాటవినే రాజు ఎవ్వరూ?
మనిషిగా ఒక్కరూ మనసు నివ్వరూ!

చరణం 1 : సందెలో జతకోరీ
ఎందరో మాధవులు
నీవెరాధ వంటారు
సందెలో జతకోరీ
ఎందరో మాధవులు
నీవె రాధ వంటారు
తోడుంటే చెబుతాను
తోడుంటే - చెబుతాను
నాలోని వేదనా!
పాడమనీ పాటవినే రాజు ఎవ్వరూ?
మనిషిగా ఒక్కరూ మనసు నివ్వరూ!

చరణం 2 : కుంకుమ సిగమల్లె
నవ్వుతూ ననుచూసి
నీవు జాణ వన్నాయిూ
కుంకుమ సిగమల్లె
నవ్వుతూ ననుచూసి
నీవు జాణ వన్నాయిూ



ఏనాడూ-ఇకరాదూ
ఏనాడూ-ఇకరాదూ
పారాణికి వేడుకా

పాడమనీ పాటవినే
రాజు ఎవ్వరూ?
మనిషిగా ఒక్కరూ
మనసునివ్వరూ!

పాట నెం. 5

రచన : కొసరాజు
పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : ఓరల్లో-ఓరల్లో
ఓరాజ నిమ్మల్లో
వయ్యారంగా రారల్లో-రారల్లో



పచ్చపచ్చగ పైరు సాగింది
వెచ్చవెచ్చగ వలపు రేగింది
ముద్దబంతి పూలవలె
అద్దమంటి మనసువలె
అక్కడ-ఇక్కడ
ఎక్కడ జూచిన
అందము చిందింది

చరణం : చెటుపై పాలపిట్టా కూసింది-హెయ్
గట్టుపై గిత్తరంకె వేసింది!
చెటుపై పాలపిట్టా కూసింది-హెయ్
గట్టుపె గిత్తరంకె వేసింది
చిన్నారి వన్నెల-సిరిసిరి జంటా
చిన్నారి వన్నెల-సిరిసిరి జంటా
చిలిపిగ-ఉలిపిగ-కిలకిల లాడింది
ఓరల్లో-ఓరల్లో
ఓరాజనిమ్మల్లో వయ్యారంగా రారల్లో-రారల్లో

చరణం 2 : మంచెపై నిలుచున్న మంగమ్మా! హెూయ్
మామయ్య వంక కాస్త చూడమ్మా!
మంచెపై నిలుచున్న మంగమ్మా! హెూయ్
మామయ్య వంక కాస్త చూడమ్మా!
వంపులు తిరిగి - వడిసెల విసిరేవు
వంపులు తిరిగి-వడిసెల విసిరేవు
ఒరిగితే-జరిగితే-గిరికీలు తింటావు
ఓరల్లో-ఓరల్లో
ఓ రాజనిమ్మల్లో
వయ్యారంగా రారల్లో

చరణం 3 : పంటచేలో లక్ష్మి వాలింది
వంకనన్నం బాగా పండింది
కృష్ణాగోదావరులు-తుంగభద్రమంజీరలు
కులుకుచు తిరిగేవరకు-దేశానికి తరుగులేదు
ప్రజలకింక దిగులులేదు
ఓరల్లో-ఓరల్లో
ఓ రాజనిమ్మల్లో
వయ్యారంగా రారల్లో-రారల్లో
పచ్చపచ్చగ పైరు సాగింది
వెచ్చవెచ్చని వలపు రేగింది
ముద్దబంతి పూలవలె-అద్దమంటి మనసువలె
అక్కడ-ఇక్కడ-ఎక్కడ చూసిన
అందము చిందింది........



పాట నెం. 6 రచన : దాశరథి
పాడినవారు:పి.సుశీల అండ్ జానకి

పల్లవి: అమ్మా! నీవులేని తావేలేదూ
నా మదిలో నిలచిపోవమ్మా!
అమ్మా! నీవులేని తావేలేదూ
నా మదిలో నిలిచిపోవమ్మా!

చరణం 1 : గడియైన నిన్నే
విడిచింది లేదూ
గడియైన నిన్నే
విడిచింది లేదూ
నీనీడ దాటి
నడిచింది లేదూ!

కనుపాపలందే
కదిలేము తల్లీ!

నీ ప్రేమతోనే
బ్రతికేము తల్లీ!

ఓ.............

అమ్మా నీవులేని తావేలేదూ
నా మదిలో నిలిచిపోవమ్మా!

రేయైన గానీ
పగలైన గానీ

రేయైన గానీ
పగలైన గానీ
ఒడిలోన దాచీ
ఊగించినావు
కనిపెంచినావు
కాపాడినావు
నినుపీడిలేము
జీవించలేము
ఓ..............



అమ్మా! నీవులేని తావేలేదూ
నా మదిలో నిలిచిపోవమ్మా!
నా మదిలో నిలిచిపోవమ్మా!


టెక్నీషియన్స్

కథ — ప్రభాకరరెడ్డి
మాటలు — మద్దిపట్ల సూరి
పాటలు — దాశరథి, కొసరాజు,
సినారె, గోపి
సంగీతం — ఎస్. పి. కోదండపాణి
డైరక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ — S. వెంకటరత్నం W.I.C.A.
కెమెరామెన్ — A. R. K. మూర్తి
కూర్పు — K. A. మార్తాండ్
కళ — అనంతరామ్
మేకప్ — రమేష్ & నాయుడు
నిర్వహణ — మాలి
ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్ — D. రఘురాంరెడ్డి

ప్రొడక్షన్ మేనేజరు — G. శ్యామ్‌కుమార్
నృత్యదర్శకులు — K. S. రెడ్డి
శేషు & రాజు
స్టూడియో — గోల్డెన్
అసోసియేట్ డైరక్టర్ — క్రిష్ణకిషోర్
అసిస్టెంట్ డైరక్టర్ — B. క్రిష్ణారావు
సహనిర్మాత — A. క్రిష్ణయ్య
నిర్మాత — B. నారాయణ
స్క్రీన్ ప్లే-డైరక్షన్ — లక్ష్మీదీపక్
పబ్లిసిటీ — రామారావు
ప్రెస్ పబ్లిసిటీ — లక్ష్మీ ఎడ్వర్ టైజర్స్


★


శ్రీ పద్మనాభ, విజయవాడ-3.




బి.యన్. మూవీస్

పచ్చని సంసారం
















స్క్రీన్‌ప్లే - దర్శకత్వం

పి.లక్ష్మీదీపక్

నిర్మాత

బి.నారాయణ

సంగీతం

ఎస్.పి.కోదండపాణి

ఫొటోగ్రఫీ

యస్.వెంకటరత్నం W.I.C.A

లక్ష్మీఫిలింస్ ద్వారా

Ramarao Arts